క్లుప్తంగా

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి గ్రామానికి చెందిన పారనందుల ప్రమోద్, మేకల అంకూష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సీతక్క ఆదివారం పరామర్శించారు. ప్రమోద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆమె వెంట ఎండీ చాంద్‌పాషా, కూనూరు అశోక్, శ్యామ్, బన్ను శ్యాం, జనార్ధన్, భిక్షపతి, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం



వెంకటాపురం(కె): మండలంలోని తానిపర్తికి చెందిన రమేశ్ ఇల్లు శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఆధ్వ ర్యంలో మండల అధ్యక్షుడు గంపా రాంబాబు చేతుల మీదుగా రూ.35 వేల నగదును అంద జేశారు. సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మి, ఉప సర్పంచ్ బానారి సమ్మక్క, గ్రామ కమిటీ సభ్యులు బానారిసమ్మయ్య, నల్లూరి సూధా కర్, సుంకరి చంటి, రాంబాబు ఉన్నారు.

108 వాహనంలో ప్రసవం



వాజేడు: మండల పరిధిలోని జగన్నాథపురం, వాజేడు గ్రామాల మధ్యన బిజినేపల్లి గ్రామా నికి చెందిన కుర్సం నాగిని 108లో ఆదివారం ప్రసవమైంది. 108 సిబ్బంది వినోద్ కుమార్, రాధా స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని బిజినేపల్లి గ్రామానికి చెం దిన కుర్సంనాగినికి పురిటి నొప్పులు రావడం తో అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో వాహనంలో వాజేడు ప్రభుత్వ వైద్యశా లకు తరలిస్తున్న క్రమంలో జగన్నాథపురం, వాజేడు గ్రామాల మధ్యన పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపారు.

రేపు ఉచిత డ్రైవింగ్ శిక్షణ

శాయంపేట : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి స్మార కంగా ఏర్పాటు చేసిన జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఈనెల 14న నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనలో భాగంగా ఉచితంగా డ్రైవిం గ్ శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీపీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మనోహర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్‌వీకేకే ఫంక్షన్ హాల్‌లో 9 గంటలకు నిర్వహించనున్న రిజిస్ట్రేషన్‌కు హాజరై పేరు నమోదు చేసు కోవాలని సూచించారు. నిరుద్యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిర్లక్ష్యానికి మూల్యం.. ప్రమాదాలు

- అతివేగం, ఓవర్‌లోడుతో వెళ్తున్న వాహనదారులు
- అవగాహన కల్పిస్తున్న పోలీసులు
- జరిమానా విధించినా మారని వైనం



జగన్నాథపురంలో ప్రమాదానికి గురైన ఆటో(ఫైల్)

వాజేడు: అతివేగం, ఓవర్‌లోడు, నిర్లక్ష్యపు డ్రైవింగ్ లతోనే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా యి. ముఖ్యంగా ఆటోలు, టాటా మ్యాజిక్ వాహ నాలు, ట్రాక్టర్లల్లో పరిమితికి మించి కూలీలను, ప్రయాణికులను తరలిస్తున్నారు. కొందరు డ్రైవర్లు నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ద్విచక్రవాహనదారులు కూడా అతివేగంగా నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. మండల పరిధిలోని జగన్నాథ పురం గ్రామం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను అతి వేగంగా నడపడంతో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు 17 మందికి గాయాలయ్యాయి. అలాగే ఏటూరు నాగారం గ్రామానికి చెందిన వేముల భరత్(30) డిసెంబర్ 18 రోడ్డు ఆగిఉన్న వ్యానును ఢీకొట్టి మృ తి చెందాడు. పస్రా గ్రామానికి చెందిన మసిక స ుభాష్(36) జనవరి 29 చంద్రుపట్ల గ్రామం నుంచి ఇంటికి వెళ్తుండగా ఎర్రబోరు వద్ద కల్వర్టును ఢీ కొని మృతి చెందాడు. జాతీయ రహదారి అయినప్పటి నుంచి చాలా ప్రమాదాలు చోటు చేసుకున్నాయి.

పరిమితికి మించి తరలింపు

వేగంగా నడుపడంతో పాటు ఓవర్ లోడుతో వచ్చిన సమయంలో వాహదారులకు పోలీసులు జరిమానా లను విధిస్తున్నారు. అయినప్పటికీ వాహనదారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రమాదాలకు గురవుతు న్నారు. ఆటోల్లో 10 నుంచి 20 మంది వరకు ప్ర యాణికులను తీసుకువస్తుండగా ట్రాక్టర్లల్లో సుమా రుగా 50 మంది కూలీలను పరిమితికి మించి తర లిస్తున్నారు. పోలీసులు రహదారిపై తనిఖీలను నిర్వహించి ఎన్ని సార్లు జరిమానాలను విధించినా వాహనదారులు మాత్రం మారడం లేదు.

పోలీసుల అవగాహన

మండలంలో పోలీసులు వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తు న్నారు. అనుమతులు ఉన్న మేరకే ప్రయాణికులను తరలించాలని సూచిస్తున్నారు. నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలను తీసుకుం టామని హెచ్చరిస్తున్నారు.

నిబంధనలు పాటించాలి



ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ రాజు

ఏటూరునాగారం: వ్యవసాయ కూలీలను, ప్రయాణికులను ఆటో పరిమితికి మించి తీసుకె ళ్లొద్దని ఆటో డ్రైవర్లు, యజమానులకు సీఐ రాజు, ఎస్సై రమేశ్ సూచించారు. ఆటో ప్రమా దాలను నివారించేందుకు ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్లు, యజమా నులకు పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రైవర్లు తప్ప నిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాల న్నారు. కెపాసిటికి మించి ప్రయాణికులతో వెళితే వాహనాలను సీజ్ చేసి లైసెన్సులు రద్దు చేయించడం జరుగుతుందన్నారు. ప్రతి వాహన దారుడు వాహనం పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లు వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రమాదల నివార ణకు డ్రైవర్లు భాగస్వాములు కావాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

ఏటూరునాగారం: రాష్ట్రంలో ఎంప్లాయిమెంట్ జన రేషన్ మార్కెటింగ్ మిషన్ కింద పనిచేస్తున్న 170 మంది ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ, వేతన స్థిరీకరణ చేయాలని ఈజీఎంఎం ఉద్యోగులు ఎమ్మెల్యే సీతక్కకు ఆదివారం వినతిప త్రం అందజేశారు. ఏటూరునాగారం గ్రామానికి వచ్చిన సీతక్కను కలుసుకొని ఈజీఎంఎం ఉద్యోగు లు పాపారావు, సరస్వతి తదితరులు వారి బాధను వెళ్లబోసుకున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి సెర్ప్, ఈజీఎంఎం ద్వారా పనిచేసిన తమకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందన్నారు. సకాలం లో వేతనాలు కూడా వచ్చే పరిస్థితి లేదు. చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ భారమవు తుందని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు.

విద్యుత్ కోతలతో ఎండుతున్న పంటలు



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

వెంకటాపురం(కె): మండలంలో విద్యుత్ కోతలతో పంటలు ఎండుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. వ్యవసాయానికి కోతలు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరుతూ వారు ఆదివారం విద్యుత్ శాఖ అధికారులకు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాటాడుతూ.. మండలంలో వ్యవసాయానికి ప్రస్తుతం రోజుకు ఆరు గంటల విద్యుత్ సరఫరా కూడా చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు చిడెం సాం బశివరావు, పల్నాటి ప్రకాష్, ప్రసాద్, నాగేశ్వరావు, పుప్పాల ఈశ్వర్, రవికుమార్, శ్రీనివాసరావు, గొర్ల కొమురయ్య తదితరులు ఉన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



సరుకులు అందజేస్తున్న సీఐ రాజు, నాసం కరుణ

ఏటూరునాగారం: పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దివం గత సాదుల ప్రసాద్ జ్ఞాపకార్థం సోదరి నాసం కరు ణ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండ లంలోని సంద్రగూడెం గిరిజనులకు సీఐ రాజు, ఎస్సై రమేష్ చేతుల మీదుగా ఆదివారం అందజే శారు. ఈ సందర్భంగా కరుణను సీఐ, ఎస్సై అభి నందించారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల ప్రభాకర్, నూతి కృష్ణమూర్తితో పాటు తదితరు లు పాల్గొన్నారు.

నియామకం



నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని రుద్రారం(చిగురుపల్లి) నాయకపోడు సేవా సంఘం గ్రామ కమిటీని ఆదివారం నియమించారు. గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పోట్ల శ్రీను, అధ్యక్షుడిగా పెరుమాండ్ల నరేందర్, ఉపాధ్యక్షుడిగా బైరవేని తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా గాదె సంజయ్, సహాయ కార్య దర్శిగా గుంటి సంపత్, కోశాధికారిగా మద్దె జనార్ధన్, ప్రచార కార్యదర్శిగా గద్దం రాజు, సలహా దారుడిగా గాలి కిరణ్, సంస్కృతిక శాఖ కార్యదర్శిగా మద్దె బుచ్చయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



గురువులతో పూర్వ విద్యార్థులు

నల్లబెల్లి : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 1994-95 పదో తరగతి చదివిన పూర్వ విద్యా ర్థులు స్థానిక రైతు వేదికలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఒకరినొకరు ఆప్యాయం గా పలుకరించుకుని యోగక్షేమాలు తెలుసుకుంటూ ఉద్వేగానికి గురయ్యారు. పాఠశాలలో చదివిన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడి పారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎండీ సర్వర్, మాలోత్ దేవా, యాదయ్య, పురాం భద్రినాధ్, పిట్టల శ్రీకాంత్‌లకు పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందించారు. అంతకుముందు పూర్వ ప్రధానోపాధ్యాయుడు ఎండీ సర్వర్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాన బోయిన రాజారాంతో పాటు పూర్వ విద్యార్థులు పుల్లూరి శివప్రసాద్, ఉడుత రాజేందర్, తొర్రూరు రామన్న, అరిగల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మ శ్రీనివాస్ రెడ్డి, రాజు, నడిగొట్లు మురళి, పాడేటి సాగర్, పరికి త్యాగరాజు, భూక్యా రాజు నాయక్ పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం



మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

పరకాల : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి దళితులను ఓటు అడిగే అర్హత లేదని బీజేపీ ఆలేరు పాలక్, పర కాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి తెలిపారు. దమ్ముంటే హుజూరాబాద్ ఉపఎన్నిక మాదిరిగా పరకాల నియోజకవర్గంలో అన్ని పేద దళిత కుటుంబాలకు దళితబంధు పథకాన్ని వర్తింప జేసిన తర్వాతే ఓటు అడుగాలని సవాలు విసిరారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 40, 43 బూత్ శక్తి కేం ద్రాల ఇన్‌చార్జ్ ఆర్‌పీ.జయంత్‌లాల్ అధ్యక్షతన కూరగాయాల మార్కెట్‌లోని శక్తి స్థల్ వద్ద మంగళ వారం నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశానికి భిక్ష పతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎం కేసీఆర్ నియంత తరహాలో పాలన సాగించడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తి, ప్రజలకు ఏకైక దిక్కు గా నిలుస్తోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమన్నారు. సమావే శంలో హుస్నాబాద్, కొత్తగూడెం అసెంబ్లీ పాలక్ దేవునూరి మేఘనాథ్, పరకాల పట్టణ ఇన్‌చార్జ్ మేకల రాజవీరు, పట్టణ కమిటీ అధ్యక్షుడు మార్త భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం

చిట్యాల: మండలంలోని ఏలేటిరామయ్యపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ ఏలేటి సరోజన లింగారెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.10లక్షల నిధులు మం జూరు కావడంతో ఈ పనులను చేస్తున్నట్లు సర్పం చ్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత రోడ్ల నిర్మా ణానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దంపతుల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దేవేంద ర్, ఉప సర్పంచ్ మల్లమ్మ, వార్డు సభ్యులు నరేష్, కళావతి, నిర్మల, తిరుపతి ఉన్నారు.

ఈదమ్మ ఎల్లమ్మ పట్నాలు ప్రారంభం



ఎల్లమ్మ గుడికి వెళ్తున్న బాసాని వంశీయులు

శాయంపేట : మండల కేంద్రంలో బాసాని వారి ఈదమ్మ ఎల్లమ్మ పట్నాలు ఆదివారం ప్రారంభమ య్యాయి. ఏటా ఐదేళ్లకోసారి ఘనంగా పట్నాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. బాసాని వంశస్తులు డప్పు వాయిద్యాలు, డీజే సౌండ్స్, బాణాసంచా కాలుస్తూ బోనాలతో వెళ్లి పట్నాలు వేయడం పరిపాటి. కనకదుర్గమ్మ వద్ద జంతు బలి నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్లమ సహకార సంఘం గౌరవ అధ్యక్షుడు బాసాని చంద్రప్రకాశ్, అధ్యక్షుడు బాసాని ప్రకాశ్, ఉపాధ్యక్షుడు సదాశివుడు, ప్రధాన కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి రాజు, రఘుపతి, కోశాధికారి మల్లయ్య, సలహా కమిటీ సభ్యులు జనార్ధన్, రవి, లక్ష్మీ నారాయణ, శ్రీనివాస్, నాగభూషణ్, సర్వేశం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

హైటెక్ డెకరేషన్స్..

- ప్రతి శుభకార్యానికి స్టేజీ తప్పనిసరి
- సినిమా సెట్టింగ్‌లను తలపించేలా వేదికలు
- పల్లెల్లోనూ విస్తరించిన పట్టణ ఆధునికత
- ఉపాధి పొందుతున్న గ్రామీణ యువత



రిసెప్షన్ కోసం ఏర్పాటు చేసిన వేదిక

కాటారం: మారుతున్న ఆధునికతను అనుగుణంగా గ్రామీణ ప్రాంతాలు సైతం పట్టణాల సంస్కృతిని అందిపుచ్చుకుంటున్నాయి. మారుమూల గ్రామాలై నప్పటికీ ఏ అంశంలోనైన పట్టణాలతో పోటీపడు తున్నాయి. ఏదైన శుభకార్యం నిర్వహించాలంటే పట్టణాల్లో ఓ రకమైన హంగుఆర్భాటాలు ఉం టాయి. అందులో స్టేజీ ఏర్పాటు అనేది ఓ స్టేటస్‌లా మారిపోయింది. ప్రస్తుతం అదే ట్రెండ్ పల్లె ప్రాం తాలకు సైతం వ్యాపించింది. మండలంలో ఏ శుభ కార్యం నిర్వహించిన అందమైన డెకరేషన్స్‌తో కూడిన స్టేజీను ఏర్పాటు చేస్తున్నారు. వివాహ వేడు కలైన.. జన్మదిన సంబరాలైన.. సీమంతం తదితర శుభకార్యాల్లో వాటికి సంబంధించిన విధంగా రకర కాల డిజైన్లతో డెకరేషన్లే మధురఘట్టాలుగా మిగిలి పోయేట్టుగా స్టేజీల ఏర్పాటు కొనసాగుతుంది. వివిధ శుభకార్యాలకు తమ బంధువులు, స్నేహితు లు, సన్నిహితులు వస్తుండడంతో వైభవంగా చేసేం దుకు ప్రతి ఒక్కరూ డెకరేషన్లు చేయిస్తున్నారు. గతంలో కానుగ ఆకులు, కొబ్బరిమట్టాలు, మామిడి ఆకులు తదితర వాటితో పచ్చని పెళ్లి పం దిరిని వేసేవాళ్లు. ఇప్పుడు సైతం నూతన హంగుల తో డెకరేషన్ స్టేజీని తప్పనిసరిగా వేస్తున్నారు. ఈ స్టేజీలు ఈ హైటెక్ యుగంలో ప్రత్యేకతను సంత రించుకుంటున్నాయి. వివిధ రకాల రంగురంగుల పందిళ్లతో పాటు సినిమా సెట్టింగులను తలపించే విధంగా పెళ్లికి వచ్చే అతిథులను మురిపించేలా డెక రేషన్లను రూపొందిస్తున్నారు. శుభకార్యాలకు సం బంధించిన స్టేజీల ఏర్పాటు కోసం ప్రజలు ఎంత ఖర్చు పెట్టడానికైన వెనకాడటం లేదు.

రకరకాల డిజైన్లు..


ట్రెండ్ మారడంతో పట్టణాలలో పాటు గ్రామాల్లో సైతం టెంట్‌హౌస్ నిర్వాహకులు, డెకరేషన్‌దారు లు స్టేజీలను వేస్తూ ఆర్జిస్తున్నారు. శుభకార్యం ఎం త చిన్నదైనా డెకరేషన్‌కు ప్రిపరేషన్ ఇస్తున్నారు. కస్ట మర్లకు నచ్చిన విధంగా డెకరేషన్లను డిజైన్ చేస్తు న్నారు. సీజన్‌లో కొత్తకొత్త సెట్టింగ్‌లు చేయడంపై దృష్టి పెడుతున్నారు. శుభకార్యాలను అనుగుణం గా దాదాపు రూ.8 వేల నుంచి రూ.50 వేల వరకు వేదికలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రముఖుల శుభ కార్యాలకైతే దాదాపు రూ.లక్ష నుంచి రూ.5 లక్షల వరకు సినిమా సెట్టింగులను తలపించేలా డెకరే షన్లు చేస్తూ ఆకట్టుకుంటున్నారు. స్థానికంగా ఉండే టెంట్‌హౌజ్ నిర్వాహకులతో పాటు వరంగల్, గోదావరిఖని, కరీంనగర్‌కు చెందిన వారు సైతం మండలంలో ఆర్డర్లు తీసుకొని పెద్ద పెద్ద శుభకార్యా లకు స్టేజిలు ఏర్పాటు చేస్తున్నారు. డెకరేషన్‌లో వాడే డేజీ, కార్నేషన్, జిప్సి, గులాబీ, జర్బరా, గ్లాడ్, ఆర్కెట్, అండొరియం, కిషాంతం వంటి పూలను వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ నుంచి తెప్పిం చుకుంటున్నారు.

కస్టమర్ల అభిరుచి మేరకు..



శుభకార్యాలను అనుగుణంగా కస్టమర్లు కోరిన మేరకు వివిధ రకాల డిజైన్లతో డెకరేషన్లు రూపొందిస్తాం. వివాహ వేడుకలు, బర్త్‌డేలు, డోలారోహణం కార్యక్రమాలకే ఎక్కువ డెకరేషన్లు చేయించేందుకు ఉత్సాహపడుతారు. పట్టణాలకు మించి డిజైన్లు మా దగ్గర అందుబాటులో ఉంటాయి.

– సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, టెంట్‌హౌస్ నిర్వాహకుడు, కాటారం



అందమైన ఆకృతిలో పెళ్లి మండపం

కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఫలితం శూన్యం



మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

కాటారం(మహాముత్తారం): కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మంథని నియోజవర్గ ప్రజలకు ఫలితం శూన్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఆరోపించారు. మంథని గోస బీజేపీ భరోసా పేరిట సునీల్‌రెడ్డి చేపట్టిన ప్రజా చైతన్యయాత్ర ఆదివారం మహాముత్తారం మండలం కనుకునూర్, రెడ్డిపల్లి, బోర్లగూడెం, నర్సింగాపూర్, మీనాజీపేట గ్రామా ల్లో కొనసాగింది. పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాలను సునీల్‌రెడ్డి ఆవిష్కరించారు. పలు పార్టీల నాయకులు బీజేపీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇంటింటికీ వెళ్లి ప్ర జలను పలకరించి ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇ వ్వాలని కోరారు. సింగంపల్లిలో ఏర్పాటు చేసిన రో డ్‌షోలో సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. రూ.లక్ష కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో మం థని ప్రాంతానికి జరిగిన లాభం ఏంటో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు తెలపాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో ఈ ప్రాంత ప్రజలు తమ భూములు, పంటలు త్యాగం చేశారని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన రైతులకు ప్రాజెక్ట్‌తో ఒరిగింది ఏంటో స్పష్టం చేయాలని అన్నారు. ఈ ప్రాంతంలోని పొలాలకు చుక్క నీరు అందించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్రం ప్రభుత్వం ఉందని విమర్శించారు. ప్రజల నుంచి ప్రజాచైతన్య యాత్రకు వస్తున్న ఆద రణను ఓర్వలేక అధికార పార్టీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని ప్రజలు తగిన బుద్ధి చెపుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య, మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, దుర్గం తిరుపతి, మల్క మోహన్, బండం వసంతరెడ్డి, పసుల శివ, పూర్ణ చందర్, తోట దేవేందర్, సారయ్య పాల్గొన్నారు.

బీజేపీ జెండా గద్దె కూల్చివేత



కూల్చివేసిన బీజేపీ గద్దె

మహాముత్తారం మండలం మీనాజీపేటలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్మించిన పార్టీ జెండా గద్దెను ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి మండలంలో మంథని గోస బీజేపీ భరోసా పేరిట ప్రజా చైతన్య యాత్ర చేపడుతున్నారు. ఇందులో భాగంగా మీనాజీపేట గ్రామంలో యాత్ర కొన సాగనుండగా పార్టీ నాయకులు జెండా ఆవిష్కర ణ కోసం నూతనంగా గద్దె నిర్మించారు. గద్దె నిర్మించిన గంటల వ్యవధిలోనే కూల్చివేతకు గురికావడం కొంత మేర వివాస్పదానికి దారితీ సింది. బీజేపీకి, సునీల్‌రెడ్డికి వస్తున్న ఆదరణను ఓర్వలేక పలువురు ఇలాంటి నీచరాజకీయాలకు పాల్పడుతున్నారని పార్టీ మండల అధ్యక్షుడు పిలుమర్రి సంపత్ ఆరోపించారు. కాగా జెండా గద్దె కూల్చివేతపై సిరికొండ సందీప్‌రావు అనే వ్యక్తి ఫిర్యాదు చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. గ్రామానికి చెందిన నలుగురిపై అను మానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై వివరించారు. కోర్టు అనుమతితో కేసు నమోదు చేసి విచారణ జరపనున్నట్లు తెలిపారు. మీనాజీపేటలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముం దస్తు చర్యలు చేపట్టారు. సుమారు 50 మంది పోలీసులు గ్రామంలో పహారా నిర్వహించి అల్ల ర్లు జరగకుండా పకడ్బందీగా వ్యవహరించారు.

ప్రత్యేక పూజలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని ధర్మశాస్తా అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలోని అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన చేసి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వేద పం డితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5.30గంటలకు సుప్రభాత సేవ, 7.45 గంటలకు అష్టాభిషేకం, 8.45 గంటలకు హారతి, 9.30గంటలకు ప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం హోమాలు, భక్త కీర్తనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, బొద్దుల దివాకర్, మాదారపు చం ద్రశేఖర్, బాల్నె సర్వేశం, వంగేటి గోవర్ధన్ గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, శ్రీరాముల శంకరయ్య, చింతల నిరంజన్, చింతల కమలాకర్‌రెడ్డి, దొడ్డ రవీం దర్, పాలకుర్తి శ్రీనివాస్, అనంతుల రాంనారాయణ, దేవాలయ గురుస్వాము లు సంజీవరావు, బాబురావు, యాదగిరి, నాగరాజు, వెంకట్రాజం, అంకూ స్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.